07–08–2020

అమరావతి

# సామాజిక ఆస్పత్రుల్లోనూ ఆక్సిజన్ బెడ్లు

- మరణాలు తగ్గించేందుకు ప్రభుత్వం యత్నాలు
- కోవిడ్ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలపై దృష్టి
- సమర్ధవంతంగా కాల్ సెంటర్ల నిర్వహణ
- సేవల్లో స్థిరత్వం అధికారుల బాధ్యత
- కోవిడ్ నివారణా చర్యల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యం
- గ్రామ, వార్డు సచివాలయాల్లో కోవిడ్, ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల సమాచారం
- ఆరోగ్యశ్రీకి రిఫరెల్ పాయింట్‌గా ఏఎన్ఎం
- బడి తెరిచే నాటికి విద్యాకానుకతో పాటు పిల్లలకు మాస్కులు
- కోవిడ్–19 నివారణ చర్యలపై సమీక్షలో సీఎం శ్రీ వైయస్ జగన్

అమరావతి :

కోవిడ్ నివారణా చర్యలపై అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష

రాష్ట్రంలో కోవిడ్ విస్తరిస్తున్న తీరు, వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న చర్యలు సమీక్షించిన ముఖ్యమంత్రి

రాష్ట్రంలో కోవిడ్ పరిస్థితులను వివరించిన అధికారులు

రాష్ట్రంలో కోవిడ్ పరిస్థితి:

– దేశవ్యాప్తంగా పాజిటివిటీ రేటు 8.87శాతం, రాష్ట్రంలో పాజిటివిటీ రేటు 8.56 శాతం, కర్ణాటకలో 9.88 శాతం, తమిళనాడులో 9.26 శాతం, మహారాష్ట్రలో 19.36 శాతం, ఢిల్లీలో 12.75శాతం

– మరణాల రేటు దేశంలో 2.07 శాతం, ఏపీలో 0.89 శాతం

కర్ణాటకలో 1.85 శాతం, తమిళనాడులో 1.63 శాతం, మహారాష్ట్రలో 3.52 శాతం

– ప్రతి మిలియన్‌కు 43,059 మందికి పరీక్షలు
శ్రీకాకుళం, కర్నూలు, కడప, కృష్ణా, నెల్లూరు, పశ్చిమ గోదావరి, చిత్తూరులో రాష్ట్ర సగటు కన్నా ఎక్కువ పరీక్షలు

రాష్ట్ర వ్యాప్తంగా కోవిడ్ ఆస్పత్రుల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న బెడ్లు 37,189
ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి సంఖ్య 16,404
ఆక్సిజన్, వెంటిలేటర్ తరహా చికిత్స పొందుతున్న వారు, 4,965

అత్యంత పారదర్శకంగా కోవిడ్ నివారణా చర్యలు:

కోవిడ్ నివారణా చర్యల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తున్నాం: అధికారులు
పెద్ద సంఖ్యలో పరీక్షలు చేస్తున్నాం, పాజిటివ్‌గా వచ్చిన కేసులను ప్రకటిస్తున్నాం: అధికారులు
పారదర్శకత అనేది కోవిడ్ నివారణా చర్యల్లో అత్యంత కీలకమైనదిగా భావిస్తున్నాం: అధికారులు
కోవిడ్ ఆస్పత్రుల్లో వైద్యం, సంబంధిత సేవల కోసం 11,200 మంది సిబ్బందిని నియమిస్తున్నామన్న అధికారులు

సీహెచ్‌సీ స్థాయికి ఆక్సిజన్ బెడ్లు:

– మరణాల రేటు తగ్గించడంపై తీసుకుంటున్న చర్యల వివరాలు ఆరా తీసిన సీఎం
– క్షేత్రస్థాయికి దీనికి సంబంధించిన వైద్యం చేరాల్సి ఉందన్న సీఎం
– తీవ్ర లక్షణాలు ఉన్న వారిపై దృష్టి పెడుతున్నామన్న అధికారులు
– మరణాలు తగ్గించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్న అధికారులు
– జ్వరం వచ్చి, శ్వాసకోస సమస్యలతో బాధ పడితే, ఆక్సిజన్ లెవల్ పడిపోతే.. టెస్టులతో సంబంధం లేకుండా వెంటనే వైద్యం కోసం ఆస్పత్రిలో చేర్పిస్తున్నామన్న అధికారులు
– అలాంటి కేసులను వీలైనంత త్వరగా ఆస్పత్రుల్లో చేర్పిస్తే.. మరణాలు నివారించవచ్చు: అధికారులు

– ఇదే విషయాన్ని జిల్లాల్లో ఉన్న అందరు అధికారులకూ చెప్పాం:

– క్లినికల్ ప్రోటోకాల్స్ పాటిస్తున్నాం : అధికారులు

– అలాంటి లక్షణాలు ఉన్న వారిపై వెంటనే స్థానికంగా ఉండే ఏఎన్ఎంకు, వైద్యులకు సమాచారం ఇవ్వమని ప్రచారం చేస్తున్నాం: అధికారులు

– సీహెచ్‌సీ స్థాయిలోనే ఇలాంటి వారి కోసం 5 నుంచి 10 బెడ్లు ఏర్పాటు చేస్తున్నాం:

– ఒక స్థాయి కేసులకు సీహెచ్‌సీలోనే వైద్యం అందిస్తాం: అధికారులు

– అంతకు మించి విషమంగా ఉంటే.. కోవిడ్ ఆస్పత్రులకు తరలిస్తాం: అధికారులు

సమావేశంలో ముఖ్యమంత్రి :

– రాష్ట్రంలో కోవిడ్ పరీక్షలు బాగా చేస్తున్నాం:

– పరీక్షల్లో 85 శాతం నుంచి 90 శాతం క్లస్టర్లు ఉన్న ప్రాంతాల్లోనే కొనసాగుతున్నాయి:

– 104, 14410 తదితర కాల్ సెంటర్ల పని తీరు సమర్థవంతంగా ఉండాలి:

ప్రజలు ఏ కాల్ సెంటర్‌కు ఫోన్ చేసినా వెంటనే స్పందించే వ్యవస్థ ఉండాలి:

– అధికారులు అప్పుడప్పుడూ ఈ కాల్ సెంటర్లకు ఫోన్ చేసి అవి సమర్థవంతంగా ఉన్నాయా? లేవా? అన్నది పరిశీలన చేయాలి?:

– కాల్ సెంటర్ సేవలపైన ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయాలి:

ఆస్పత్రులు, కోవిడ్ కేర్ సెంటర్లలో భోజనం, పారిశుద్ధ్యంపై సీఎం ఆరా:

– మెనూ కచ్చితంగా అమలు చేసేలా చూస్తున్నామన్న అధికారులు

– దీని వల్ల నాణ్యమైన భోజనం అందుబాటులోకి వస్తోందన్న అధికారులు

– అలాగే ఆహార పదార్థాల ప్యాకేజింగ్‌పై కూడా శ్రద్ధ పెట్టామన్న అధికారులు

– డాక్టర్ వైయస్సార్ టెలి మెడిసిన్ ద్వారా మందులు పొందిన వారికి మళ్లీ ఫోన్ చేసి సేవలపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం ఆదేశం

– మనం అందించే సేవల్లో స్థిరత్వం ఉండాలన్న సీఎం

– వ్యవస్థలు ఉన్నట్టు ఉంటాయి గాని, అవి స్థిరంగా పని చేస్తున్నాయా? లేదా? అనే దానిపై అధికారులు పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలి:

— ఎప్పటికప్పుడు వస్తున్న లోపాలను సరిదిద్దుకోవాలి:
— ఎదురవుతున్న లోపాలను అంగీకరించి వాటిని సరిదిద్దుకున్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలం:
— అవసరాలకు అనుగుణంగా అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలి:

— సీఎం ఆదేశాల మేరకు 110 కోవిడ్ ఆస్పత్రుల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశామన్న అధికారులు, మిగిలిన చోట్ల కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని వెల్లడి.
— కోవిడ్ ఆస్పత్రుల్లో సేవలపైనా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం ఆదేశం
— వైద్యం, మందులు, పారిశుద్ధ్యం, భోజనం.. తదితర అంశాల్లో సేవలు ఎలా ఉన్నాయన్న దానిపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్న సీఎం
— కోవిడ్ ఆస్పత్రుల్లో పాటించాల్సిన ఎస్ఓపీల మీద కూడా హెల్ప్ డెస్క్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్న ముఖ్యమంత్రి

కోవిడ్‌పై అవగాహన, వైరస్‌కు చికిత్స ఎక్కడ దొరుకుతుందన్న దానిపై విస్తృత ప్రచారం:

— గ్రామ, వార్డు సచివాలయాల్లో పోస్టర్లు అతికించాలి: సీఎం
— ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ఆస్పత్రులు, ఇతర వివరాలు అందుబాటులో ఉంచాలి: సీఎం
— గ్రామాల్లో ఉన్న ఏఎన్ఎంలు ఆరోగ్యమిత్రలుగా పని చేయాలి. వారు ఆరోగ్యశ్రీకి రిఫరెల్ పాయింట్‌గా ఉండాలి: సీఎం
— కోవిడ్ ఆస్పత్రుల వివరాలు కూడా ఈ పోస్టర్‌లో ఉండాలి: సీఎం
— వైద్యం కోసం ఎక్కడకు వెళ్లాలన్న దానిపై ఏఎన్ఎం తగిన విధంగా మార్గనిర్దేశం చేయాలి: సీఎం
— దీంట్లో వాలంటీర్ భాగస్వామ్యం కూడా ఉండాలి:

— కోవిడ్ సోకిందని అనిపిస్తే  ఏం చేయాలన్న దానిపై అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద హోర్డింగ్స్, పోస్టర్లు పెట్టించాలి: సీఎం
— కోవిడ్ ఉన్నట్టుగా అనుమానం ఉంటే.. ఏం చేయాలన్న దానిపై ప్రతి ఒక్కరికీ తెలియజేయాలి:
— కోవిడ్ నివారణా చర్యల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యం తీసుకోండి:

**ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలను చేపట్టాలి:**

**– ఎమ్మెల్యేలకు పూర్తిస్థాయి సమాచారం అందుబాటులో ఉంచండి:**

**– స్కూళ్లు తెరిచే సమయానికి పిల్లలకు మాస్కులు ఇవ్వాలని సీఎం ఆదేశం**

**– విద్యాకానుకతోపాటు పిల్లలకు మాస్కులు కూడా ఇవ్వాలి:**

**– ముఖ్యమంత్రి ఆదేశాలు ప్రకారం ప్లాస్మా ఇచ్చే వారికి రూ.5 వేలు ఇస్తున్నామన్న అధికారులు**